




# కరపత్రం

SINCE 2014

బుధవారం జూన్ 11 2025 | సంపుటి :0 | సంచిక :236 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4






### ఢిల్లీలోనే మకాం వేసిన సిఎం రేవంత్

# మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

## కొందరు మంత్రుల శాఖల మార్పుపైనా చర్చ



- కెసి వేణుగోపాల్, ఖర్గేలతో సిఎం మంతనాలు
- పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జూన్10:**
తెలంగాణ మంత్రుల శాఖల్లో భారీ మార్పులకు అవకాశం ఉన్నట్లు సమాచారం. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు శాఖల మార్పులపైన కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే రెండురోజులుగా ఢిల్లీలో మకాం వేసిన సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేతల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఢిల్లీ నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఇకపోతే సోమవారం కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాలతో గంటకుపైగా రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి బేటి అయ్యారు. ఖర్గేతో భేటీ తరువాత మంత్రుల శాఖల మార్పులు ఖరారు కానున్నాయి సమాచరం. అలాగే కొత్త మంత్రులకు కూడా శాఖల కేటాయింపు జరుగుతుంది. ఈ క్రమంలో ప్రస్తుతం వివిధ శాఖలను నిర్వహిస్తున్న మంత్రుల శాఖల్లో కూడా మార్పులు చోటుచేసుకుంటాయని ప్రచారం నడుస్తోంది. మంత్రి పదవులే కాదు.. శాఖల కేటాయింపుల్లోనూ సామాజిక న్యాయంకు ప్రాధాన్యత నివ్వాలని కాంగ్రెస్ అధిష్టానం పేర్కొంది. కొందరు మంత్రుల పనితీరు సరిగా లేదంటూ ఇప్పటికే కొందరు పార్టీ నేతలు అధిష్టానానికి నివేదించారు. అలాగే మంత్రుల పనితీరుపై ఇప్పటికే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధిష్టానానికి నివేదిక ఇచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు, వివిధ స్థాయి నేతలతో భేటీలో అందిన సమాచారం ఆధారంగా ఆమె నివేదికలు రూపొందించారు. కీలక శాఖల బాధ్యతలు అన్ని కొందరు మంత్రులే నిర్వహిస్తుండటంతో పని భారం కారణంగా కొన్ని శాఖల్లో ఆశించిన ఫలితాలు రావట్లేదనే అంచనలో కాంగ్రెస్ ముఖ్య నేతలు ఉన్నారు. మంత్రుల పనితీరు వ్యవహార శైలిపై కేసి వేణుగోపాల్ గతంలోనే ఢిల్లీలో సమావేశం నిర్వహించి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ పాలనా వ్యవహారాలు, మంత్రుల వ్యవహార శైలి, పనితీరుపై తన అంచనాలను అధిష్టాన ముఖ్యులతో సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. విద్య, మున్సిపల్ పట్టణాభివృద్ధి, హోం, న్యాయం సహా పదికి పైగా కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖను విడగొట్టి మున్సిపల్ శాఖను మరొకరికి ఇచ్చే అవకాశం ఉంది. కాగా తనకు విద్యుత్తు లేదా విద్యాశాఖ ఇవ్వాలని వివేక్ కోరుతున్నారు.

మిగతాది 2లో



## కేసీఆర్ విచారణలో కీలక మార్పులు!

**హైదరాబాద్:**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఓపెన్ కోర్ట్ కాకుండా ఇన్ కెమెరా విచారణ చేసే యోచనలో కమిషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న కేసీఆర్ ఇన్ కెమెరా విచారణ? చేపట్టనుంది. దీంతో బహిరంగ విచారణకు కేసీఆర్ హాజరు కాకుండా ఇన్ కెమెరా ముందే కమిషన్ విచారణలో కేసీఆర్ పాల్గొననున్నారు.కమిషన్ అడిగే ప్రశ్నలకు ఇన్ కెమెరా సమాధానం చెప్పనున్నారు. ఇప్పటి వరకు కమిషన్ ముందు పాల్గొన్న వారిని ఓపెన్ కోర్టులోనే కమిషన్ విచారించింది. కేసీఆర్‌ను మాత్రం మాజీ సీఎం హెూదాలో ఇన్ కెమెరా విచారణకు హాజరయ్యే అవకాశం కల్పించింది. నేడు కమిషన్ ముందు 115 సాక్షిగా కమిషన్ ముందు కేసీఆర్ హాజరు కానున్నారు.



2లో..

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

- జూబలీ హిల్స్ ఉప ఎన్నికపై అప్పుడే రాజకీయాలు
- సొంత కులం వారికే టిక్కెట్ వచ్చేలా యత్నాలు



## హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు: హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్:**
వర్షాకాలం అత్యవసర బాధ్యతల అప్పగింతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. విపత్తు నిర్వహణ అంతా ఒకే గొడుగు కింద ఉండాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. జీహెచ్ఎంసీ పరిధి మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను హైడ్రాకు అప్పగించినట్లు చెప్పారు. "హైదరాబాద్‌లో 300 ప్రాంతాల్లో వరద నీరు నిలుస్తోంది. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లపై గతంలో పర్యవేక్షణ ఉండేది కాదు. వరద నీరు.. చెరువులు, నాలాల్లోకి మళ్లించే వ్యవస్థ సరిగా లేదు. వరద నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేశాం. ఈ ఏడాది వర్షాకాలంలో సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటాం"అని రంగనాథ్ పేర్కొన్నారు.



## 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

- అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం
- ప్రపంచ దేశాలు భారత్‌వైపు చూసేలా చేసిన మోడీ
- 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకం విడుదల
- కార్యక్రమంలో మాట్లాడిని కేంద్రమంత్రికిషన్ రెడ్డి

**విజయవాడ,జూన్10:**
మోదీ నాయకత్వంలో.. ఈ 11సంవత్సరాలలో దేశంలోని అన్ని రంగాలు అభివృద్ధి పథంలో ముందుకి దూసుకెళుతున్నాయని భారత ప్రధాని నరేంద్ర మోదీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశంసల జల్లులు కురిపించారు. దేశ ప్రజల కోసం ఆయన అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. విజయవాడ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దేశంలో బీజేపీ ప్రభుత్వం సాధించిన విజయాలను మాట్లాడుతూ..

2లో..



2లో..

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

- బస్ భవన్ ముట్టడికి కవిత యత్నం
- రోడ్డుపై బైఠాయించడంతో అరెస్ట్
- బస్ భవన్ ఎదుట బిఆర్ఎస్‌వి మెరుపు ధర్నా

**హైదరాబాద్,జూన్10:**
తెలంగాణ జాగృతి నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు. పెంచిన బస్ పాస్ ధరలను వెంటనే తగ్గించాలంటూ తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి మంగళవారం బస్ భవన్‌ను ముట్టడించేందుకు కవిత ప్రయత్నించారు. ఆ క్రమంలో ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆమె రోడ్డుపై బైఠాయించడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ మేరకు కవిత, పోలీసుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. కవిత ధర్నాతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. దీంతో కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను చంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## కాంగ్రెస్‌లో పనిచేసే వారికే పదవులు: ఎమ్మెల్యే దానం నాగేందర్



**హైదరాబాద్:**
కాంగ్రెస్ పార్టీలో హామీలు ఉండవని.. పనిచేసే వారికే పదవులు దక్కుతాయని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. హిమాయత్‌నగర్‌లో రూ.60లక్షలతో రోడ్డు పనులను దానం ప్రారంభించారు. అనంతరం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడారు. "సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గ విస్తరణ చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యం కల్పించారు. రాహుల్‌గాంధీ ఆశయాలను రేవంత్ ముందుకు తీసుకెళ్తున్నారు" అని దానం చెప్పారు. జీహెచ్ఎంసీ నుంచి మంత్రి పదవి వస్తుందా అన్న ప్రశ్నకు ఇంకా సమయం ఉందని.. వేచి ఉండాలని సూచించారు. నూతన మంత్రులుగా బాధ్యతలు స్వీకరించినవారికి దానం అభినందనలు తెలిపారు.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

- తెలంగాణలో పెట్టుబడులతో షైవా గ్రూప్ భాగస్వామి
- రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎంవోయూ
- ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు
- ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు
- ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్,జూన్10:**
తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల్లో చూపించే ప్రభుత్వం అని ఐటీ- శాఖా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారిందన్నారు.



మిగతాది 2లో

# 11 ఏళ్లలో అవినీతి రహిత సమర్థ పాలన

మొదటిపేజీ తరువాయి

గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని స్పష్టం చేశారు.' ఒక్క రూపాయి అవినీతి జరిగిందని ఏ రాజకీయ పార్టీ కూడా ఆరోపణలు చేయలేదని, నీతి నిజాయితీతో ఒక సమర్థవంతమైన నాయకత్వంతో మోదీ పాలన కొనసాగుతోందన్నారు.. ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా మోదీ పాలన సాగుతోంది. అన్ని సామాజిక వర్గాల వారికి పెద్దపీట వేసి పాలన చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన అనేక పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరిగేలా ప్రణాళికలు ఉంటున్నాయి. కరోనా సమయంలో పేద ప్రజలు ఎవరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో రేషన్ అందించారు. 4 కోట్ల ప్రజలకి ఇళ్లు కట్టించారు. మౌలికంగా అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. అలాగే మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఇంకా బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోడీ పాలన ఉందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని కిషన్ రెడ్డి తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా 'వన్ నేషన్ వన్ ట్యాక్స్' లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు. అలాగే మోడీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82 శాతం వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రయిక్ పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు- పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు. మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఆఒఒఃఘా ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. బేటీ- బచావో - బేటీ- పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమికి ప్రజలు మంచి విజయాన్ని అందించారని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశానికి సుపరిపాలన, ధృడమైన నాయకత్వంతో మంచి పాలన అందిస్తున్నారని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ కేవలం అభివృద్ధి చెందిన భారత దేశమే కాదు ప్రతి సామాజికవర్గం ఎదుగుదల సాధించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో దేశాన్ని పాలించగల సత్తా ఉందని ప్రజలు భావించి బీజేపీకి భారీ విజయాన్ని అందించారని చెప్పారు. సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్‌తో అన్ని లక్ష్యాలని ఛేదించాలనే ఉద్దేశంతో మోదీ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. దేశంలో అవినీతి రహిత పాలన ఉండాలని ప్రజలు భావించి బీజేపీని గెలిపిస్తున్నారని చెప్పుకొచ్చారు పురందేశ్వరి. ఆంధ్రరాష్ట్రంలో గత జగన్ ప్రభుత్వం రాక్షస పాలనతో ప్రజలని ఇబ్బందులకి గురి చేశారని పురందేశ్వరి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏపీలో అధికారంలోకి వచ్చాక అభివృద్ధి దిశలో పాలన కొనసాగుతోందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు అందించటం అలాగే రాజధాని నిర్మాణం కోసం నిధులు కేటాయించారని పురందేశ్వరి పేర్కొన్నారు.

## బోధన్ లో వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు...



**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్10..**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి మంత్రి పదవి కేటాయించకపోవడంతో బోధన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన చేపట్టారు. యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తలారీ నవీన్ ఆధ్వర్యంలో యువజన నాయకులు పట్టణంలోని బీటి నగర్ లో గల వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి కాంగ్రెస్ పార్టీ జండాలు చేత పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సుదర్శన్ రెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ట్యాంక్ పై నుండి దూకేస్తామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసులు, కాంగ్రెస్ నాయకులు ఘటన స్థలానికి చేరుకుని వారిని సముదాయించడంతో కిందికి దిగి నిరసన విరమించారు.

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన సబ్ కలెక్టర్...



**కరపత్రం ప్రతినిధి బోధన్ జూన్ 10..**

బోధన్ డివిజన్ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మంగళవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. బోధన్ మండలంలోని పెంటకలాన్, కోటగిరి మండలంలోని గన్నారం గ్రామాలలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులను సబ్ కలెక్టర్ వికాస్ సందర్శించారు. భూ సమస్యలు ఉన్న ప్రతి రైతు దగ్గర నుండి దరఖాస్తును స్వీకరించి భూ భారతి పోర్టల్ లో పొందుపరచి సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు విఠల్, గంగాధర్, ఆర్ఐ గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

## పుడమిపుత్ర అవార్డు అందుకున్న "సాన"



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ చెందిన ప్రముఖ రైతు సాన రామకృష్ణారెడ్డి పుడమిపుత్ర అవార్డును హైదరాబాదులోని రవీంద్రభారతిలో మంగళవారం అందుకున్నారు.

రైతు, జంతు ప్రేమికుడు, సానా రామకృష్ణారెడ్డికి హైదరాబాదులోని రవీంద్ర కాన్ఫరెన్స్ భారతి హాల్లో పుడమి పుత్ర అవార్డును వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ కు చెందిన పుడమిపుత్ర అవార్డుకు జూరీ కమిటీ ఎంపిక చేశారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగు నరసింహారెడ్డి ,దేవీ లక్ష్మీనరసయ్య, కట్కు రే శంకర్ కే చంద్రశేఖర్ రెడ్డి జబ్బార్ ఖాన్ నల్లవెల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి గ్రామ పంచాయతిలో రెవిన్యూ సదస్సు:



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి



ఎల్లంపల్లి గ్రామ పంచాయతిలో రెవిన్యూ సదస్సు ను మండల తహసీల్దార్ తూము రవీందర్ మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ....ఎల్లంపల్లి గ్రామ పంచాయతిలో జరిగిన రెవిన్యూ సదస్సులో అత్యధికంగా 38 అప్లికేషన్ రావటం జరిగిందనీ,ప్రజలు సరైన రీతిలో ఇట్టి రెవిన్యూ సదస్సులలో పాల్గొని తమకున్న భూమి సమస్యలకి తగిన రీతిలో అప్లికేషన్ పెట్టుకోవాలని ,అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ డిప్యూటీ తహసీల్దార్ ఎం తిరుపతి సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ.శ్రీమాన్ ఏ ఎస్ ఓ శైలజ, జూనియర్ అసిస్టెంట్ పోచయ్య, మీసేవ నిర్వాహకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు రాజాసింగ్ హాట్ కామెంట్స్

మొదటిపేజీ తరువాయి

గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం కుల సమీకరణ ఆధారంగా బీజేపీ అభ్యర్థిని నిర్ణయించ బోతుందంటూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా ఆయన వ్యాఖ్యానించారు. దీంతో జూబ్లీహిల్స్ టికెట్ రెడ్డి సామాజిక వర్గానికేనంటూ పార్టీలో ఓ చర్చ ప్రారంభమైంది. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక ఆరు నెలల తర్వాత ఉంటుందని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ముస్లిం ఓట్ బ్యాంకును బీఆర్ఎస్‌కి ఎంఐఎంలు విక్రయించారని ఆయన విమర్శించారు. అయితే రానున్న ఉప ఎన్నికల్లో ముస్లిం ఓటు బ్యాంకును ఎంఐఎం నేతలు.. బీఆర్ఎస్ పార్టీకి అమ్ముతారా? లేక కాంగ్రెస్ పార్టీకి విక్రయిస్తారా? అనేది చూడాలన్నారు.

ఇక బీజేపీ విషయానికి వస్తే.. గతంలో కుల రాజకీయం జరిగిందన్నారు. మరి ప్రస్తుతం కూడా కుల రాజకీయం జరుగుతుందా? లేక పార్టీలోని సీనియర్లకు అవకాశం ఇస్తారా? అనేది చూడాల్సి ఉందని ఎమ్మెల్యే రాజా సింగ్ అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో సోమవారం మరణించారు. ఈ నేపథ్యంలో మరికొన్ని నెలల్లో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. మరోవైపు ఇటీవల హైదరాబాద్‌లో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ప్రముఖులు సైతం ఇదే కార్యక్రమానికి హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహకరిస్తే.. తెలంగాణ అభివృద్ధి దూసుకుపోతుందన్నారు. ఈ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఆ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య అంతర్గతంగా కోల్డ్ వార్ నడుస్తుందంటూ పార్టీలో చర్చ నడుస్తోందనే ఓ ప్రచారం సాగుతోంది.

## బస్ పాస్ ధరల పెంపుపై నిరసన

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలుగా దోచుకుంటోందని.. విద్యార్థులు, ప్రజలపై తీవ్ర భారం పడుతోందని ఈ సందర్భంగా కవిత ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రాయణ గుట్ట పోలీస్ స్టేషన్‌కు కవితను తరలించడంతో జాగృతి కార్యకర్తలు సైతం భారీగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని రకాల బస్ పాస్ ఛార్జీలను టీజీఎస్ఆర్టీసీ పెంచింది. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌తోపాటు- మెట్రో డీలక్స్ ఛార్జీలనూ పెంచేసింది. మరోవైపు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు బస్ భవన్ ఎదుట మెరుపు ధర్నా చేపట్టారు. ధర్నాకు దిగిన అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్‌తో పాటు- బీఆర్ఎస్వీ శ్రేణులను, విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సు పాస్ ఛార్జీలు పెంచడం వల్ల పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుంది. ఒక్కో విద్యార్థిపై రూ. 250 నుంచి రూ. 350 వరకు భారం పడుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విద్యార్థులపై ఈ విధమైన భారం ఏదీ విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఒకవైపు బస్సులను పెంచక విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ.. మరోవైపు చార్జీలు పెంచి విద్యార్థులపై రేవంత్ సర్కార్ ఆర్థిక భారాన్ని మోపుతుందని గెల్లు శ్రీనివాస్ యాదవ్ మండిపడ్డారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. దాదాపు 20 శాతం మేర ఛార్జీలను పెంచడంతో హైదరాబాద్ నగర వాసులపై అధిక భారం పడనుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. అయితే ఈ బస్ పాస్ ఛార్జీల పెంపుపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే స్పందించారు. బస్ పాస్ ఛార్జీలు పెంచి చాలా కాలమైందని.. ఈ నేపథ్యంలో వాటిని పెంచాల్సి వచ్చిందంటూ వివరణ ఇచ్చారు. బస్ ఛార్జీల పెంపు నేపథ్యంలో ప్రజలపై ఆర్థిక భారం పడుతుందంటూ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టయ్యారు

## మంత్రులకు శాఖల కేటాయింపులపై కసరత్తు

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వద్ద విద్యుత్ శాఖ ఉంది. త్వరలో కొన్ని కార్పొరేషన్ చైర్మన్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా తెలంగాణలో కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శాఖల కేటాయింపుపై హస్తినలో కసరత్తు మొదలైంది. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయి దాదాపు గంటసేపు చర్చించారు. మంత్రులకు శాఖల కేటాయింపుపైనే ప్రధానంగా వీరి చర్చ సాగినట్టు- తెలిసింది. ప్రస్తుతం మంత్రివర్గంలో ఎవరెవరి దగ్గర ఏయే శాఖలున్నాయి? రెండు, మూడు మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారెవరు? కొత్తగా మంత్రివర్గంలో చేరిన వాకిటి శ్రీహరి, గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కు ఏ శాఖలు కేటాయించాలి? అనే అంశాలపై సుధీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. దీనికి
సంబంధించిన జాబితాను కేసీ వేణుగోపాల్‌కు సీఎం రేవంత్ అందించినట్టు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలను కొత్తవారికి కేటాయించే అంశంపై సమాలోచన జరిగినట్టు- తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలన్నీ ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. అందులో ప్రధానమైనవి.. విద్య, పురపాలకం, హోం, గనులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- సంక్షేమం, వాణిజ్య పన్నులు, పశుసంవర్ధక శాఖ, న్యాయ, కార్మిక, క్రీడలు యువజన శాఖ. వీటిలో విద్యా శాఖను తనకు కేటాయించాలని గడ్డం వివేక్ కోరుతున్నట్టు- తెలిసింది. ఇదే విషయాన్ని మల్లికార్జున ఖర్గేకు సైతం తెలియజేసినట్టు- సమాచారం. అయితే, వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ.. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్టు- జోరుగా ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు-.. మంత్రివర్గంలో స్థానం దక్కుతుందని ఆశించి నిరాశ చెందిన వారి ప్రభావమెంత వారిని శాంతింపజేయడం ఎలా అనే అంశాలపై కూడా కేసీ, రేవంత్ రెడ్డి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. మంత్రివర్గంలో మరో ముగ్గురికి అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన వారికి ఈసారి చోటు- కల్పిస్తామనే నమ్మకం కలిగించాలని రేవంత్ రెడ్డికి కేసీ సూచించినట్టు తెలిసింది. అలాగే.. ప్రస్తుతం కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహిస్తున్న వారి వ్యవహారశైలి, పనితీరు తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నట్టు- సమాచారం. ఈ నేపథ్యంలో ఒకరిద్దరి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే అవకాశం ఉన్నట్టు- కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే ఉత్తమ్‌కు పిలుపు రావడంతో అనుమానలు బలపడుతున్నాయి. ఉత్తమ్ నీటిపారుదలతో పాటు పౌరసరఫరాల శాఖ నిర్వహిస్తున్నారు. దీంతో ఆయన శాఖల్లో మార్పులు జరగవచ్చని అంటున్నారు.

## బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు అనుకూలం

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దని, తెలంగాణకు వచ్చే పెట్టుబడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి షైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుందని తెలిపారు. తెలంగాణలో షైవా గ్రూప్ భాగస్వామిగా మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. షైవా గ్రూప్, టారానిస్ క్యాపిటల్ కలిపి రాష్ట్రంలో రూ.2,125 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. బయోసైన్స్, కృత్రిమ మేధలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమన్నారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమయ్యేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం
కృషి చేస్తోందన్నారు. ఏడాదిన్నరలో 60వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రైవేటు రంగంలో లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఏడాదిన్నరలో రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదిరాయని చెప్పారు. ప్రభుత్వంపై నమ్మకంతో పెట్టు-బడిదారులు ముందుకు వస్తున్నారన్నారు. యువత మన ఆస్తి.. వారిలో నైపుణ్యాలు నింపేందుకు స్కిల్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని తెలిపారు. రాష్ట్రం అవకాశాల గని.. ఆవిష్కరణలకు, అవకాశాలకు, ప్రతిభకు కేంద్రమని పేర్కొన్నారు. అంతర్జాతీయ భాగస్వాములను రాష్ట్రం ఆకర్షిస్తోందన్నారు. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు కుదిరాయని, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించిందని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. 'తెలంగాణ ప్రభుత్వం కొత్త పరిశ్రమలకు మెరుగైన అవకాశాలు కల్పిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహకాలు చూసి శైవ గ్రూప్ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకుంది.13 వందల కోట్లతో బయోటెక్ సంస్థ పెట్టుబడులు పెడుతున్నారు. ఐదు సంస్థల్లో 2100 కోట్లు-, 5 వేల మందికి ఉపాధి కలగనుంది. సాంకేతిక పరమైన కొత్త ఆవిష్కరణలకు ప్రభుత్వం పెట్టుబడి దారులకు సహకారం అందిస్తుంది. 18 నెలల్లో 3 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు, లక్ష మందికి తెలంగాణ యువతకు ఉపాధి లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి అడుగు నుంచే విమర్శలు చేస్తున్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల్లో చూపిస్తున్నాం' అని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. 'పెట్టుబడులు రావడం లేదు, కంపెనీలు పోతున్నాయి అనే విమర్శలకు ఇది కౌంటర్ అన్నారు. తెలంగాణకు వచ్చే పెట్టు-బడులు ప్రతిపక్షాలకు కనిపించడం లేదా?. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతకు మరింత ఉపాధి లభించనుంది. తెలంగాణ ప్రతిభకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా మారింది. పెట్టుబడుల విషయంలో ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేయొద్దు. పరిశ్రమల వాతావరణాన్ని డిస్టర్బ్ చేయొద్దు. భవిషత్తులో పెద్ద సంఖ్యలో పెట్టు-బడులు తీసుకొస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన వంటేరు ప్రతాప్ రెడ్డి

**గజ్వేల్ జున్ 10, కరపత్రం ప్రతినిధి**


సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంలో భారతదేశంలోని నెంబర్ వన్ గా ఉంచిన అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించిన వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి భారతదేశంలోని అన్ని పార్టీలను ఏకం చేసి కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు అలాంటి నాయకునికి కాంగ్రెస్ ప్రభుత్వం కమీషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత అధికారాన్ని చేపట్టి ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కాలేశ్వరం కొండపోచమ్మ సాగర్ మల్లన్న సాగర్ రంగనాయక సాగర్ లాంటి ఎన్నో రకాల ప్రాజెక్టుల నిర్మాణం చేసి కోటి ఎకరాల తెలంగాణ మాగానిగా మార్చిన కెసిఆర్ కాంగ్రెస్ కమీషన్



నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజ్యం చేయడానికి రైతుల యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి రైతుబంధు రైతు బీమా రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయడం రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం మిషన్ భగీరథ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గడపకు త్రాగునీరు అందించిన కెసిఆర్ కు కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు హరీష్ రావు కాలేశ్వరం ప్రాజెక్టు కోసం క్లుప్తమైన సమాచారంతో కాలేశ్వరం ప్రాజెక్టుపైప్రతి అంశాన్ని క్లుప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేశారని తెలిపారు కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ ముఖ్యమంత్రి మాట్లాడడం చాలా దారుణం అన్నారు కమిషన్ ముందు హరీష్ రావు వాస్తవాలను చెప్పారన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో మహారాష్ట్రలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ఉమ్మడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సహకరించలేదన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దిగజారు మాటలను మానుకోవాలని హితవు పలికారు ప్రజలకిచ్చిన 6 గ్యారంటీలను అమలు కాని 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్కాములు అవినీతి అక్రమాలు భూకబ్జాలు సెటిల్మెంట్లు అని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ డెవలప్మెంట్ ఏమిటని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీర, కౌన్సిలర్లు గోపాల్ రెడ్డి, ఎంపీపీ పందు గౌడ్, జడ్పిటిసి రామచంద్రం, ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ అమరేందర్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, జిల్లా యువజన అధ్యక్షులు నాగరాజు బాల్రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కృష్ణ గౌడ్, ఆంజనేయులు, నర్సింగరావు, నరేష్ గుప్తా, సతీష్ చారి,అహ్మద్, స్వామి చారి, పెద్దంగుల శ్రీనివాస్, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి ఐలయ్య తదితరులున్నారు

# 19 ఏళ్ల అమ్మాయి ఉరి వేసుకొని ఆత్మహత్య

**పేట్ బషీరాబాద్, జూన్ 9 కరపత్రం ప్రతినిధి**



19 ఏళ్ల తేజస్విని అనే అమ్మాయి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం సుభాష్ నగర్ లాస్ట్ బస్ స్టాప్ ప్రాంతంలో నివాసముండే రాకేష్ కుమార్ కూతురు తేజస్విని వయస్సు19 సంవత్సరాలు, ఇటీవల గౌతమి కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుంది. కాగా ఈమె 8.6.2025 ఆదివారం రోజు రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఎవరితోనో ఫోన్ లో మాట్లాడడం గమనించిన తల్లిదండ్రులు అమ్మాయిని మందలించారు. మరుసటి రోజు ఉదయం తల్లిదండ్రులు ఇద్దరు డ్యూటీ కి వెళ్లారు. అప్పటికే మనస్థాపానికి గురి చెందిన తేజస్విని ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసుకొని సీలింగ్ ఫ్యాన్ కు చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అదే సమయంలో ఆక్ట్ ఫైబర్ టెక్నీషియన్ ఇంటి వద్దకు వచ్చి మృతురాలి తండ్రికి ఫోన్ చేశాడు. టెక్నీషియన్ వచ్చాడు అని కూతురికి చెప్పడానికి పలుమార్లు ఫోన్ చేయగా. ఎంతసేపటికి ఫోన్ తీయకపోవడంతో పక్కనే ఉన్న లక్ష్మీ అనే మహిళకు ఫోన్ చేసి చెప్పాడు. ఆమె ఇంటి వద్దకు వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు చున్నితో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో పక్కనే ఉన్న కోణార్క్ హాస్పటల్ కు తీసుకువెళ్ళగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలి తండ్రి రాకేష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు...

# సామాజిక న్యాయం... కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- దళితులకు మంత్రివర్గంలో పెద్దపీట వేసిన సీఎం రేవంత్ రెడ్డి
- పిసిసి కార్యవర్గంలో బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత
- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

**గజ్వేల్ జున్ 10, కరపత్రం ప్రతినిధి**

రాష్ట్రంలో సామాజిక న్యాయం పాటిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ



దళితులు, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రోత్సహిస్తుండగా ఇందుకు ఇటీవల ఏర్పాటు చేసిన మంత్రివర్గం, పిసిసి కార్యవర్గాన్ని ఉదాహరణగా తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హయాంలో ఒకటి రెండు శాతం ఉన్న కులాలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇవ్వగా, అందుకు భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దళితులు బీసీలకు పెద్దపీట వేసినట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా చారిత్రాత్మక నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతున్న సీఎం రేవంత్ రెడ్డి మరింత ఉత్సాహంతో కొత్త కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. పంట రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉచిత బస్సు సౌకర్యం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, పేదలకు ఒకేసారి మూడు నెలల ఉచిత బియ్యం అందజేత వంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి బయట పెడుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత కొత్త కొత్త డ్రామాలకు తెరలేపుతున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నో ఆశలతో నమ్మి ఓటేసిన గజ్వేల్ ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్ తన పార్టీ ఎమ్మెల్యే చనిపోతే మాత్రం పరామర్శకు వెళ్లినట్లు వివరించారు.

# ఎంఎల్ఎల్సీ, కవిత అరెస్టు..


**జూన్ 10 కరపత్రం ప్రతినిధి**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆర్టీసీ బస్ పాస్ ఛార్జీల పెంపును నిరసిస్తూ ఆమె బస్ భవన్ ముట్టడికి ప్రయత్నించారు. ఈ క్రమంలోనే కవితను అడ్డుకున్న పోలీసులు ఆమెతో పాటు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

# సైకో కిస్సర్.. అమ్మాయి కనిపిస్తే చాలు ముద్దు పెట్టేస్తాడు!

**బెంగళూరు. జూన్. 10, కరపత్రం ప్రతినిధి**



సైకో కిస్సర్.. అమ్మాయి కనిపిస్తే చాలు ముద్దు పెట్టేస్తాడు! ఇటీవల బెంగళూరులో ఓ సైకో కిస్సర్ అలియాస్ మదన్ మహిళల పట్ల రెచ్చిపోయాడు. అతను పార్కులు, ప్రజా ప్రదేశాల్లో మహిళలను బలవంతంగా ముద్దు పెట్టుకుంటూ వేధింపులకు పాల్పడ్డాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు "సైకో కిస్సర్"ను తాజాగా అరెస్ట్ చేశారు. మదన్ పలు మహిళలను లైంగిక వేధింపులకు గురిచేశాడు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్న మదన్ కొన్ని నెలల క్రితం తన ఉద్యోగాన్ని వదులుకున్నాడని పోలీసులు విచారణలో తెలిసింది.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

- పల్లెపహాడ్ లో బడిబాట కార్యక్రమం
- ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలు
- పిల్లల్ని ప్రైవేట్ స్కూలుకు పంపించవద్దని తల్లిదండ్రులకు సూచన
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల

**గజ్వేల్ జున్ 10, కరపత్రం ప్రతినిధి**



ప్రైవేట్ స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే సకల సౌకర్యాలతో కూడిన మెరుగైన విద్యను అందిస్తున్నారని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను గురించి తల్లిదండ్రులకు, గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలకు పోటీ తత్వం పెంపొందుతుందని, నిత్య జీవితంలో తలెత్తిన వివిధ సమస్యలను ఎలా అధిగమించాలో ప్రభుత్వ పాఠశాలల్లో నేర్పిస్తామన్నారు. సుమారుగా 90 శాతం ఉద్యోగాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికే వస్తున్నాయనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తుంచుకోవాలన్నారు. డబ్బులు పెట్టికొనే విద్య మనకెందుకని, ప్రైవేటు విద్య పైన తల్లిదండ్రులు, ప్రజలు మోజు వీడాలన్నారు. పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపించవద్దని మంజుల కోరారు. ఆరుగాలం చెమటోడ్చి కష్టపడి సంపాదించిన డబ్బును తల్లిదండ్రులు ఫీజుల పేరిట వృధా చేసుకోవద్దని సూచించారు. చక్కటి ఉచిత చదువుతోపాటు సకల సౌకర్యాలు కలిగిన మన ఊరిలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆర్అండ్ఆర్ వన్ ప్రభుత్వ పాఠశాల పిల్లల్ని అన్ని విషయాల్లో అద్భుతంగా తయారు చేస్తున్నామని చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో యూకేజి నుంచి 7వ తరగతి వరకు పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో బోధనను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయురాలు ఎం ప్రభావతి, ఆర్. రేణుక, బి. గీతా మాధురి, సీహెచ్ శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ఎఫైర్.. భర్త, పిల్లలపై మహిళ విషప్రయోగం



**కర్ణాటక జూన్.10,కరపత్రం ప్రతినిధి**

ఎఫైర్.. భర్త, పిల్లలపై మహిళ విషప్రయోగం కర్ణాటకలోని హసన్ జిల్లాలో ప్రియుడితో వివాహేతర సంబంధం కోసం తన భర్త, పిల్లలు అత్తగారి ఆహారం, కాఫీలో విషం కలిపి హత్య చేయడానికి ప్రయత్నించింది. చైత్ర అనే మహిళకు గజేంద్రతో 11 ఏళ్ల క్రితం వివాహం కాగా.. వారికి 8, 10 సంవత్సరాల పిల్లలు ఉన్నారు. ఏడాదిగా శివ అనే వ్యక్తితో చైత్ర ఎఫైర్ పెట్టుకుంది. తన వివాహేతర సంబంధాన్ని అడ్డుకుంటారనే భయంతో చైత్ర కుటుంబాన్ని అంతమొందించడానికి కుట్ర పన్నిందని పోలీసులు తెలిపారు.



# డిప్యూటీ సీఎం భట్టికి హైకమాండ్ నుంచి పిలుపు


**న్యూ ఢిల్లీ ప్రతినిధి జూన్ 10 కరపత్రం ప్రతినిధి**

డిప్యూటీ సీఎం భట్టికి హైకమాండ్ నుంచి పిలుపు కాసేపట్లో ఢిల్లీకి వెళ్లనున్న డిప్యూటీ సీఎం భట్టి మంత్రుల సమావేశంలో ఉండగా ఫోన్ శాఖల మార్పుపై ఆరా తీసిన హైకమాండ్ ఇప్పటికే ఢిల్లీ బయల్దేరిన ఉత్తమ్.. కాసేపట్లో ఢిల్లీ వెళ్లనున్న డిప్యూటీ సీఎం భట్టి రెండు రోజులుగా ఢిల్లీలోనే సీఎం రేవంత్‌రెడ్డి మంత్రుల శాఖల్లో మార్పులు చేసే యోచనలో అధిష్ఠానం కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై.. రాహుల్‌గాంధీ, ఖర్గేను కలవనున్న ఉత్తమ్, భట్టి

# వివాహిత ప్రాణం తీసిన అక్రమ సంబంధం

- 13 సార్లు కత్తితో పొడిచి వివాహితను హత్య చేసిన ప్రియుడు

**బెంగుళూరు. జూన్ 10 కరపత్రం ప్రతినిధి**



బెంగుళూరు బాణశంకరి పరిధిలోని హేమ్మిగేపుర ప్రాంతంలో నివసించే హరిని (33) అనే మహిళకు, 2012 లో దేసేగౌడ (41) అనే రైతుతో వివాహం కాగా, వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు మూడేళ్ల క్రితం ఒక జాతరలో యహాస్ (25) అనే యువకుడితో పరిచయం ఏర్పడి, ఆ పరిచయం వివాహేతర సంబంధంగా మారి, తరచూ యహాస్ ను కలుస్తున్న హరిని ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇవ్వగా, యహాస్ ను కలవడం ఆపేసిన హరిని ఈ నెల 6వ తేదీన చివరిగా ఒకసారి కలుద్దాం అని నిర్ణయించుకొని, ఒక హోటల్ రూమ్ లో కలుసుకున్న యహాస్, హరిని కుటుంబ సభ్యుల ఒత్తిడి వల్ల మరోసారి కలవలేనని చెప్పడంతో, తనతో తెచ్చుకున్న కత్తితో హరినిని 13 సార్లు పొడిచి హత్య చేసిన యహాస్ వివాహేతర సంబంధం ముగించడం ఇష్టం లేదని, అందుకే హత్య చేశానని విచారణలో పేర్కొన్న యహాస్

# అన్నం పెట్టమంటే కోడలు చెప్పుతో కొడుతుంది.

**హన్మకొండ జిల్లా జూన్ 10 కరపత్రం ప్రతినిధి**



కోడలిని అన్నం పెట్టమంటే చెప్పుతో కొడుతుందని కలెక్టరేట్ లో ఫిర్యాదు చేసిన వృద్ధ దంపతులు హన్మకొండ జిల్లా పరకాల మండలం సీతారాంపూర్ గ్రామానికి చెందిన కొమురమ్మ, సమ్మయ్య అనే వృద్ధ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు ఆస్తి పంచిపెట్టిన తరువాత తమకు అన్నం పెట్టడం లేదని, అన్నం పెట్టమంటే కోడలు చెప్పుతో కొడుతుందని ఆవేదన వ్యక్తం చేసిన వృద్ధ దంపతులు తమను పట్టించుకోని వారికి ఆస్తి ఎందుకు ఇవ్వాలని, తమ ఆస్తి తమకు ఇప్పించాలని విజ్ఞప్తి చేస్తున్న వృద్ధ దంపతులు

కరపత్రం తెలుగు దిన పత్రిక

బుధవారం జూన్ 11 2025

# సైదాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూన్ 10**

రాజ్యాంగమే మా జాతులను కాపాడుతుంది ఇది దళిత జాతుల విజయంచట్టం సామాన్య ప్రజలకు, పోలీసులకు సమానమే అని నిరూపించబడింది మహేందర్ కుటుంబానికి ప్రాణహాని ఉంది వారికీ ఏమైనా జరిగితే ఎస్సై భార్గవ్ దే బాధ్యత–తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ ఈరోజు హుజూరాబాద్ పట్టణంలో గల ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ గత నెల రోజుల కిందట దళితుడైన బత్తుల మహేందర్ ను ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, ఇద్దరు కానిస్టేబుల్స్ ఆకాష్ రెడ్డి, అజయ్ ల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంలో దళిత సమాజం విజయంగా భవిస్తున్నాము అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చట్టం పై గౌరవంతో పోరాడాము ఆ పోరాట ఫలితమే ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ కానిస్టేబుల్స్ పై కేసు నమోదు చేయడం జరిగింది పోలీసులపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు




తప్పులు చేస్తే చూస్తూ ఊరుకోవద్దని తప్పకుండా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై గౌరవం ఉంటుందని లేకుంటే పోలీస్ వ్యవస్థ పైనే నమ్మకం పోతుందని ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నాము పోలీసు అధికారులు ఇప్పటికైనా అన్యాయాన్ని గుర్తించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని తెలియజేస్తున్నాం మా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన పోరాడుతామని మా జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని తప్పకుండా


FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
District Karimnagar P.S. Saidapur Year 2025 FIR No. 94/2025 Date 09-06-2025
Occurrence of Offence: Day Thursday
Address Place Area/Mandal Saidapur Street/Village Somaram
City/District KARIMNAGAR State Telangana
Name Bathula Mahender
Father's /Husband's Name Mallaiah
Age 40 Years
Nationality India Caste Madiga
Area/Mandal Saidapur Street/Village Perukapalli
City/District KARIMNAGAR State TELANGANA
Name Bhargav
Gender Male
Nationality India

రాజ్యాంగం పరిధిలో పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం ఎస్సై భార్గవ్ ను కానిస్టేబుల్స్ ను వెంటనే సస్పెండ్ చేస్తూ అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, బాధితుడి తల్లి బత్తుల శంకరమ్మ, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ న్యాయవాది జీడి రవితేజ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ మాదిగ, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు


# అయ్యప్ప దేవాలయం పై తెలంగాణ చీఫ్ సెక్రటరీ వినతిపత్రం ఇచ్చిన సిలివేరు శ్రీకాంత్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 10**

జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న అవినీతి 2006 నుండి 2025 వరకు దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులు కానుకలుగా ఇచ్చిన కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆలయాన్ని తామే నిర్మించినట్టుగా కొందరు అవినీతికి పాల్పడుతున్న వారి పై శాఖవరంగా, చట్టపరంగా చర్యలు తీసుకొని అయ్యప్ప దేవాలయంను కాపాడవలసిందిగా కోరుతున్నాము.జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న అవినీతి 2006 నుండి 2025 వరకు దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులు కామకలుగా ఇచ్చిన కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆలయాన్ని తామే నిర్మించినట్టుగా కొందరు అవినీతికి పాల్పడుతున్నారు. అయ్యప్ప దేవాలయానికి భక్తులు విరాళాలుగా అందించిన కోట్లాది రూపాయలు మార్పిడి చేసుకొని లెక్కలు చూపకుండా దండుకుంటున్నారు. కొందరు వ్యక్తులు వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు తొత్తులుగా మారి పవిత్రమైన దేవాలయానికి సంబందించిన పామ్మును వారి స్వార్థ ప్రయోజనాల



కోసం వాడుకొంటున్నారు. అయ్యప్ప భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తలకు డబ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూములపైన ఎండోమెంట్ కమీషనర్ కు సరెండర్ చేసి ఎండోమెంట్ ఇ.డి. ద్వారా ఎంక్వేయరీ చేయించి కోట్లాది రూపాయలు డబ్బులను దుర్వినియోగం చేసిన వారి పై శాఖవరంగా, చట్టవరంగా చర్యలు తీసుకొని అయ్యప్ప దేవాలయంను


తేది: 10-06-20
...యుత గౌరవనీయులైన చీఫ్ సెక్రటరి
...దరాబాద్ - తెలంగాణ గారికి.
విషయము:- జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న అవినీతి 20... నుండి 2025 వరకు దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, ఇ... భక్తులు కామకలుగా ఇచ్చిన కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆలయాన్ని... తామే నిర్మించినట్టుగా కొందరు అవినీతికి పాల్పడుతున్న వారి పై శాఖవరం... చట్టవరంగా చర్యలు తీసుకొని అయ్యప్ప దేవాలయంను కాపాడవలసిందిగ... కోరుతున్నాము.

నా మనవి ఏమనగా సిలివేరు శ్రీకాంత్ తండ్రి: రాజయ్య, నివాసం: ఇంటి నెం. 6-2-... ...శాలి స్ట్రీట్, గ్రామం & మం॥ జమ్మికుంట, జిల్లా: కరీంనగర్.

జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో జరుగుతున్న అవినీతి 2006 నుండి 20... ...కు దేవాలయం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వాములు, ఇతర భక్తులు కామకలుగా ఇచ్చిన కోట్... ...పాయలతో నిర్మించిన ఆలయాన్ని తామే నిర్మించినట్టుగా కొందరు అవినీతికి పాల్పడుతున్నా... ...య్యప్ప దేవాలయానికి భక్తులు విరాళాలుగా అందించిన కోట్లాది రూపాయలు మార్పిడి చేసుకొ... ...క్కలు చూపకుండా దండుకుంటున్నారు. కొందరు వ్యక్తులు వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్తల... ...త్తులుగా మారి పవిత్రమైన దేవాలయానికి సంబందించిన పామ్మును వారి స్వార్థ ప్రయోజన... ...ం వాడుకొంటున్నారు. అయ్యప్ప భక్తులకు తెలియజేయకుండానే వారికి దగ్గర ఉన్న వ్యాపారవేత్త... ...బ్బుతో పాటు దేవాలయానికి సంబంధించిన భూములపైన ఎండోమెంట్ కమీషనర్ కు సరెండర్ ... ...డోమెంట్ ఇ.డి. గారి ద్వారా ఎంక్వేయరీ చేయించి కోట్లాది రూపాయలు డబ్బులను దుర్వినియో... ...న వారి పై శాఖవరంగా, చట్టవరంగా చర్యలు తీసుకొని అయ్యప్ప దేవాలయంను కాపాడవలసిం... ...తున్నాము. దీని వెంట మ్యాన్ పేవర్లో వచ్చిన కథనాలు అన్ని జతవరచనైనది.

ఇట్లు
సిలివేరు శ్రీకాంత్
సామాజిక కార్యకర్త
ఇంటి నెం. 6-2-17,

కాపాడవలసిందిగా కోరుతున్నాము. దీని వెంట మ్యాన్ పేవర్లో వచ్చిన కథనాలు అన్ని జతపరచనైనది.

# సోనియా గాంధీ విగ్రహాలపై వివాదం

**– "రూ. 250 కోట్లు అవసరమా?"**

**– సామాజికవేత్త కాశెట్టి కుమార్**

**కరపత్రం ప్రతినిధి హుజూరాబాద్, జూన్ 10::**

తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ విగ్రహాల ఏర్పాటు ప్రతిపాదనపై తీవ్ర దుమారం రేగుతోంది. సామాజికవేత్త కాశెట్టి కుమార్ ఈరోజు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో సోనియా గాంధీ విగ్రహానికి రూ. 25 లక్షల చొప్పున మొత్తం రూ. 250 కోట్లు ఖర్చు చేసేందుకు ప్రైవేట్ టెండర్లు పిలిచే అవకాశం ఉందని వచ్చిన వార్తలపై అభ్యంతరం వ్యక్తం చేశారు."ఒకవైపు జీతాలు లేవని, అప్పు పుట్టలేదని ప్రభుత్వం అంటున్నప్పుడు, రూ. 250 కోట్లు ఖర్చు చేసి సోనియా గాంధీ విగ్రహాలు పెట్టడం ఎంతవరకు సమంజసం?" అని కాశెట్టి కుమార్ ప్రశ్నించారు. మిస్ వరల్డ్ పోటీలకు కూడా భారీగా ఖర్చు చేశారని ఆయన ఆరోపించారు. "బతికున్నప్పుడు విగ్రహాలా?"సోనియా గాంధీ బతికి ఉండగానే విగ్రహాలు ఏర్పాటు చేయడంపై కాశెట్టి కుమార్ అభ్యంతరం వ్యక్తం



చేశారు. "బతికి ఉన్నప్పుడు విగ్రహాలు చేయడం సరైన పద్ధతి కాదు. కాంగ్రెస్ నాయకులే చాలామంది సోనియా గాంధీకి బతికున్నప్పుడు విగ్రహాలు చేయవద్దని నాకు ఫోన్ చేసి చెబుతున్నారు," అని ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని ఆలోచించాలని ఆయన కోరారు.అవసరం లేని ఖర్చు, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలి.విగ్రహాల ఏర్పాటుకు బదులుగా ఆ నిధులను పేద పిల్లల స్కూళ్ల నిర్మాణానికి, అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వడానికి ఉపయోగించవచ్చని కాశెట్టి కుమార్ సూచించారు. "నిన్న విదేశాల నుంచి వచ్చిన అందగత్తెల పోటీలకు, వారికి బనాయించడం, చేతులు పిసుక్కోవడం వంటి రిమార్కులు వస్తున్నాయి. ఇవన్నీ చాలా చెడ్డ విషయాలు," అని ఆయన తీవ్రంగా విమర్శించారు.సోనియా గాంధీ విగ్రహాలకు బదులుగా సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని కాశెట్టి కుమార్ డిమాండ్ చేశారు. "వారు మన దేశానికి సేవ చేశారు. అటువంటి విగ్రహాలు పెట్టండి," అని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

# కనీస వేతనం 25000 లకు పెంచాలని బీఎంస్ ధర్నా

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకుమంగళవారం రోజున కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి కి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పసుల శ్రవణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల జీవోలను వెంటనే సవరించి కార్మికుల కనీస వేతనం 25000 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు., భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి అక్రమంగా నిధులు స్వాహా చేసిన వారిని శిక్షించి, బి ఓ సి బోర్డును ప్రక్షాళన చేసి కార్మిక సంఘాలకు




ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. అదే విధంగా ఈపీఎఫ్ 95 కనీస పెన్షన్ 1000 నుండి రూపాయలు ఐదువేలకు పెంచాలని, మరియు అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటుచేసి ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని పేర్కొన్నారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో వంద పడకలతో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి కార్మికులకు ఆధునిక వైద్యం అందించాలని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 12 000వేల రూపాయలు వెంటనే చెల్లించానని డిమాండ్ చేశారు లేని పక్షంలో కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున రాబోవు కాలంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి రేణిగుంట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజిగిరిషరీఫ్ రైతులు సకాలంలో స్పందించి మీ సమస్యలు తీర్చుకోండి తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 10**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఆదేశానుసారము తెలంగాణ రాష్ట్రంలో భూభారతి చట్టం–2025 లో భాగంగా జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులు సకలములో స్పందించి మీ భూ సమస్యలు ఎలాంటివైనా మా దృష్టికి తీసుకువచ్చి మీ సమస్యలు పరిష్కరించుకోవాలని తహసిల్దార్ వెంకటరెడ్డి అన్నారు తేదీ.11.06.2025 నుండి 12.06.2025. (02) రోజులలో బిజీగిరి షరీఫ్ గ్రామములో ఉదయం 10.00 గం.ల నుండి సాయంత్రం 4.00 గం.ల వరకు వావిలాల, రైతు వేధిక లో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించబడును.కావున , బిజిగిరిషరీఫ్ గ్రామ రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకొనుటకు నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకొని ఇట్టి రెవెన్యూ సదస్సును వినియోగించుకొగలరని కోరారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మానసిక దివ్యాంగుల పాఠశాలలో అడ్మిషన్స్ ప్రారంభం.



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూన్ 10**

జమ్మికుంట పట్టణంలోని మానసిక దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక పాఠశాలలో అడ్మిషన్స్ ప్రారంభమైనవి. ఐదు సంవత్సరాల పైబడి 30 సంవత్సరాలలోపు దివ్యంగా విద్యార్థులు ఎవరైనా ఇట్టి పాఠశాలలో ప్రవేశం పొందవచ్చని పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు ఒక ప్రకటన లో తెలియజేశారు. 20 మంది దివ్యాంగ విద్యార్థులకు కూడా హాస్టల్ వసతి సౌకర్యం కల్పించబడుతుందని ఆయన తెలిపారు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు,మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, వార్డ్ కౌన్సిలర్లు, దివ్యాంగుల తల్లిదండ్రులు, తదితరులు అందరూ దివ్యంగా విద్యార్థులను ఇట్టి ఆశ్రమంలో చేర్పించి వారి మనోవికాసానికి,వారి అభివృద్ధికి పాటుపడగలరని కోరుతున్నాం

# బదిలీపై వెళ్తున్న పర్సనల్ డిజిఎంకు సన్మానం



కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి

ఆర్.జి 1 ఏరియాలో డిజిఎం పర్సనల్ గా విధులు నిర్వహిస్తున్న డి.కిరణ్ బాబు యస్.టి.పి.పి జయ్ పూర్ పవర్ ప్లాంట్ కు బదిలీ అయిన సందర్భంగా మంగళవారం ఆర్జి 1 జిఎం డి.లలిత్ కుమార్ కిరణ్ బాబుకి రిలివింగ్ ఉత్తర్వును అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని జియం కార్యాలయం ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికీ ఆర్జీ.1 లోని వివిధ డిపార్ట్ మెంట్ ఉన్నతాధికారులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించి పూలబోకెలు అందజేసి వారు చేసిన సేవాలను కొనియాడారు. ఆలాగే ఈ సందర్బంగా పర్సనల్ డిపార్ట్ మెంట్ %శ్రీశీ% పని చేయుచున్న అధికారులు మరియు ఉద్యోగులు డిజిఎం పర్సనల్ డి.కిరణ్ బాబు బదిలీ అయిన సందర్భంగా వారితో కలిసి పని చేసిన అనుభావాలు తమకు గొప్ప అనుభూతి ఇచ్చాయని వారి సమక్షంలో ఏ లోటు లేకుండా ఉన్నందుకు తామంత రుణపడి ఉన్నామని తెలియజేసారు. ఈ సందర్భంగా డిజియం పర్సనల్ ని శాలువాతో ఘనంగా సన్మానించి పూలబోకెలు అందజేసి తమతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ సందర్బంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అర్జి–1 ఏరియ పర్సనల్ డిపార్ట్మెంట్ లో వారు చేసిన సేవలను చేసిన పనులను కొనియాడారు, వారు మున్ముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్, హన్మంతరావు, అధికారులు కుమార స్వామీ, పర్చేజ్ అధికారి బీమా ఐటి అధికారి రాజేష్, డి.వై.ఎస్.సి వరప్రసాద్, వీరారెడ్డి, పర్సనల్ డిపార్ట్ మెంట్ పి.ఓ.ఎ ఊట్ల దేవా చారి, రమేష్, చారి, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రొంపికుంట పాఠశాలలో బడి బాట కార్యక్రమం:

కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి




కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట పాఠశాల ఆవరణలో బడి బాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామంలో బడి ఈడూ పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీ తో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వేగోళం సత్యనారాయణ గౌడ్, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ ఎమ్ ఏం.శ్రీనివాస్ రెడ్డి , గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి ,ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, ఏ. ఎన్. ఎమ్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.